బీసీలంతా ఆలోచన చేయాలె..

బీసీ వర్గాలు ఏకం కాకుండా ఆధిపత్యవర్గాల కుట్ర
బీసీ బిడ్డ 'కాసాని' గెలుపునకు బీసీలు క్రియాశీలకంగా
వ్యవహరించాలని పిలుపునిస్తున్న బీసీ నేతలు

బీసీ కులాలను అణచివేతకు గురిచేస్తున్న రాజకీయ పార్టీలకు ఓటు వేసే విషయంలో బీసీలంతా ఆలోచన చేయాలని బీసీ సంఘాలు పేర్కొంటున్నాయి. ఎన్నో ఏండ్లుగా కులహంకారంతో ఆధిపత్య వర్గాలు కుట్ర చేసి బీసీ వర్గాలు ఏకం కాకుండా ప్రయత్నం చేస్తున్నాయని మండిపడుతున్నారు. చేవెళ్ల లోక్‌సభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ నేత ఒకరు బీసీలను చిన్నచూపు చూస్తూ చేసిన వ్యాఖ్యలు ఇందులో భాగమేనని నేతలు చెబుతున్నారు. అన్ని బీసీ వర్గాలు ఏకమైతే తమకు అధికారం దూరమవుతుందనే భయం కాంగ్రెస్ పార్టీ నేతలకు పట్టుకోవడం వల్లనే ఈ తరహా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని పేర్కొంటున్నారు. అటువంటి నేతలు అధికారంలోకి రాకుండా బీసీలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు నేతలు సూచిస్తున్నారు. చేవెళ్ల లోక్‌సభ ఎన్నికల బరిలో నిలిచిన కాసాని జ్ఞానేశ్వర్ గెలుపునకు బీసీలంతా క్రియాశీలకంగా పనిచేయాలని కోరుతున్నారు. చేవెళ్ల ఎన్నికతోనే బీసీ కులాలు రాజ్యాధికారానికి పునాది వేసుకోవాలని బీసీ నేతలు పిలుపునిస్తున్నారు. **- రంగారెడ్డి, ఏప్రిల్ 26 (నమస్తే తెలంగాణ)**

జ్ఞానేశ్వర్ గెలుపు.. వెనుకబడిన కులాల అభివృద్ధికి మలుపు

చేవెళ్ల బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు వెనుకబడిన కులాల అభివృద్ధికి మలుపు. బడుగు, బలహీన వర్గాల గొంతుకైన జ్ఞానేశ్వర్‌ను ఎంపీగా గెలిపించుకుంటే చేవెళ్ల పార్లమెంట్ ప్రజలకు అన్ని విధాలుగా మేలు జరుగుతుంది. ముఖ్యంగా వెనుకబడిన వికారాబాద్, రంగారెడ్డి జిల్లాలు అభివృద్ధి సాధిస్తాయి. అందుకు అన్ని కులమతాల ప్రజలు పార్టీలకు అతీతంగా కాసానిని గెలిపించాలి.
- వెంకటయ్య, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, తాండూరు

చేవెళ్ల గడ్డపై ఎగిరేది గులాబీ జెండానే..

96 కులాల బీసీ ఐక్య వేదికను ఏర్పాటు చేసి అందరినీ ఒక్క తాటిపైకి తీసుకువచ్చిన చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు ఖాయం. ఎవరెన్ని కుట్రలు చేసినా, మోసాలు చేసినా చేవెళ్ల గడ్డపై కచ్చితంగా బీఆర్ఎస్ జెండా ఎగురుతుంది. బీసీల ముద్దు బిడ్డ కాసాని భారీ మెజార్టీతో ఘన విజయం సాధిస్తారు. బీసీల కోసం అనేక ఉద్యమాలు చేసిన జ్ఞానేశ్వర్‌కు బీసీల మద్దతు సంపూర్ణంగా ఉంటుంది.
- ఉమాశంకర్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్, తాండూరు

పార్టీలతో సంబంధం లేదు

రాజకీయ పార్టీలతో మాకు సంబంధం లేదు. పార్లమెంట్‌లో ముదిరాజ్‌లకు సంబంధించిన బాధలు, అమలుచేయాల్సిన చట్టపరమైన విషయాలు కాసానికి తెలుసు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు ఆయన చేసిన సేవలు ఎనలేనివి. జనరల్ సీట్లో పార్లమెంట్ స్థానాన్ని ముదిరాజ్ బిడ్డ పోటీ చేయడం చాలా ఆనందంగా ఉన్నది.
- మాణెయ్య, బీఆర్ఎస్ బీసీ సెల్ ముదిరాజ్ నవాబుపేట మండల అధ్యక్షుడు

ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారు

ఓటు బ్యాంకుగా వాడుకునే రాజకీయ పార్టీల మాటలు నమ్మి మోసపోకుండా బీసీలమంతా ఈసారి ఐక్యతతో ముందుకు వెళ్తాం. బీసీలకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. బీసీలను గత ప్రభుత్వాలు జనరల్ సీట్లలో నిలిపిన సందర్భాలు లేవు. ప్రస్తుతం జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు ఓటు వేసి గెలిపిద్దాం.
- వెంకటేశ్ ముదిరాజ్, నవాబుపేట

బీసీల గొంతు పార్లమెంట్‌లో వినిపిస్తారు



బీఆర్ఎస్ పార్టీ నుంచి పార్లమెంట్ అభ్యర్థిగా బరిలో నిలిచిన బీసీ నేత కాసాని జ్ఞానేశ్వర్‌ను ఎంపీగా గెలిపిస్తే బీసీల గొంతును పార్లమెంట్‌లో వినిపిస్తారు. జనాభాలో అత్యధికంగా ఉన్న బీసీలంతా ఏకతాటిపైకి వచ్చి కాసాని గెలుపు కోసం సైనికుల్లా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం గత 40 ఏండ్లుగా పోరాటం చేస్తూ, 96 బీసీ కులాలను ఏకతాటిపైకి తీసుకువచ్చిన ఘనత కాసానికే దక్కుతుంది. చేవెళ్ల గడ్డపై బీసీ నేతకు ఎంపీ బరిలో నిలిచే అవకాశం కల్పించిన కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు.
- కమ్మరి శ్రీనివాస్, బీసీ నేత, షాబాద్

బీసీ నేత కాసానిని గెలిపించుకుందాం

బీసీలంతా ఒక్కటై ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీసీ నేత కాసానిని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం. కాంగ్రెస్, బీజేపీలు బీసీలకు సక్రమంగా సీట్లు కేటాయించకుండా మోసం చేస్తున్నాయి. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బీసీలను గుర్తించి 50 శాతం ఎంపీ సీట్లు బీసీలకు కేటాయించడం గొప్ప పరిణామం. చేవెళ్ల గడ్డపై బీసీ నేతకు అవకాశం రావడం సంతోషకరం.
- సురేశ్‌ముదిరాజ్, షాబాద్

కాసానికి బీసీలు అండగా నిలవాలి

చేవెళ్లలో బీఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న బీసీ నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్‌కు బీసీలందరూ ఏకతాటిపై వచ్చి గెలిపించుకోవాలి. గతంలో కేసీఆర్ రంజిత్‌రెడ్డికి, విశ్వేశ్వర్ రెడ్డిలను నమ్మి టికెట్ ఇచ్చి గెలిపిస్తే వారు స్వలాభం కోసం పార్టీలు మారారు. అలాంటివారిని మళ్లీ గెలిపిస్తే బీసీలకు న్యాయం జరుగదు. బీసీల సమస్యలపై ఒక బీసీ నాయకుడు మాత్రమే పోరాడుతాడు తప్ప ఇతరులు పోరాడరు.
- వల్లూరి రమేశ్, ఆర్‌కేపురం

బీసీల సత్తా చాటుదాం

బీసీల ఓట్లను కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్‌కు వేసి బీసీల సత్తా ఏంటో చూపుదాం. కాంగ్రెస్, బీజేపీ చేవెళ్లలో అగ్రవర్ణ నాయకులకు టికెట్ ఇచ్చింది. కేసీఆర్ ఒక బీసీ నాయకుడైన జ్ఞానేశ్వర్‌కు టికెట్ కేటాయించి బీసీలకు పెద్దపీట వేస్తున్నారు. కాసానిని గెలిపిస్తే సామాజికంగా బీసీలకు న్యాయం జరుగుతుంది.
- సిద్దగోని వెంకటేశ్‌గౌడ్, ఆర్‌కేపురం

ఎన్నికల్లో మా శక్తిని చాటుతాం

వెనుకబడిన వర్గాల ఐక్యతపై కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలు సరైనవి కావు. ఏండ్ల తరబడి బీసీ వర్గాలను రాజకీయపక్షాలు ఓటు బ్యాంకు రాజకీయాలకు వాడుకుంటున్నాయి. చేవెళ్ల పార్లమెంటు స్థానాన్ని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బీసీ బిడ్డ కాసానికి ఇవ్వడం ద్వారా ఈ వర్గాల పట్ల తన చిత్తశుద్ధిని చాటుకున్నారు. ఈ ఎన్నికల్లో జ్ఞానేశ్వర్‌నుఅధిక మెజార్టీతో గెలిపించుకుని బీసీల శక్తిని చాటుతాం.
- మోహన్ ముదిరాజ్, మియాపూర్

అహంకార వ్యాఖ్యలు సరికాదు

రాజకీయ సామాజిక సమానత్వం కోసం వెనుకబడిన వర్గాలు క్రియాశీలక పోరాటాన్ని కొనసాగిస్తూ ముందుకు సాగుతున్నాయి. బీసీలు ఎల్లప్పుడూ ఐక్యతతోనే తమ సంక్షేమం కోసం పోరు చేస్తున్నాయి. ఇట్లాంటి సమయాల్లో బీసీల ఐక్యత పట్ల కాంగ్రెస్ నేతలు అహంకారపూరితంగా వ్యాఖ్యలు చేయడం సరికాదు. చేవెళ్లలో బీసీ బిడ్డ కాసానికి ఓటు వేసి గెలిపించి పార్లమెంటుకు పంపుదాం.
- చంద్రమోహన్ సాగర్, బీసీ సెల్ అధ్యక్షుడు, మియాపూర్

బీసీలంతా ఐకమత్యంగా ఉన్నప్పుడే లబ్ధి

బీసీలంతా ఐకమత్యంగా ఉన్నప్పుడే లబ్ధి చేకూరుతుంది. కాంగ్రెస్ నాయకులు బీసీల పట్ల వ్యవహరిస్తున్న తీరు దారుణం. ఇలాంటివారికి ఓటు హక్కు, ఐక్యతతోనే తగిన గుణపాఠం నేర్పించాలి. చేవెళ్లలో బీసీల ముద్దుబిడ్డ, ఉద్యమ నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నది.
- రఘుముదిరాజ్, మైలార్‌దేవ్‌పల్లి

అన్ని వర్గాల ప్రజలకు అండగా కాసాని

అన్ని వర్గాల ప్రజలకు కాసాని జ్ఞానేశ్వర్ అండగా ఉంటారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి ఆయన శక్తి వంచన లేకుండా కృషి చేస్తారు. గతంలో ఉద్యమ సమయంలోనూ ఆయన తనదైన శైలిలో ఉద్యమించి హక్కుల కోసం పోరాడారు. రాజకీయాలకతీతంగా బీసీలు సిద్ధమై బీసీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలి.
- కొండల్‌ముదిరాజ్, కాటేదాన్

బీఆర్ఎస్ అభ్యర్థికి పట్టం కడుతాం

రాబోయే ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న కాసాని జ్ఞానేశ్వర్‌కు పట్టం కడుతాం. కాసాని పరిగి నియోజకవర్గానికి మంచి పరిచయమున్న నాయకుడు. బీసీల సమస్యలు పరిష్కారం కావాలంటే జ్ఞానేశ్వర్‌కు ప్రజలు పట్టం కట్టాలి. ఇతర పార్టీలకు చెందిన నాయకులను గతంలో గెలిపించినా ఎప్పుడూ ప్రజల సమస్యలను పట్టించుకోలేదు.
- మందిపల్ వెంకట్,
పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర కార్యదర్శి, కులకచర్ల

బీసీ అభ్యర్థితోనే న్యాయం సాధ్యం

బీసీలకు న్యాయం జరుగాలంటే బీసీ అభ్యర్థితోనే సాధ్యం అవుతుంది. చాలా ఏండ్ల నుంచి చేవెళ్ల పార్లమెంటు నుంచి బీసీలకు ఏ పార్టీలు అవకాశం ఇవ్వలేదు. కాని బీఆర్ఎస్ అధినేత కాసాని జ్ఞానేశ్వర్‌కు ఎంపీ అభ్యర్థిగా అవకాశం ఇచ్చారు. ఈ అవకాశాన్ని బీసీలు సద్వినియోగం చేసుకొని బీసీల సత్తా ఏంటో నిరూపించాలి.
- చాకలి అంజిలయ్య, మాజీ సర్పంచ్, బొంరెడ్డిపల్లి, కులకచర్ల మండలం

ఓటు హక్కు వినియోగించుకోవాలి

జూబ్లీహిల్స్ అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్, సికింద్రాబాద్ ఆర్డీఓ దశరథ్‌సింగ్ రాథోడ్



ఓటర్ స్లిప్‌లు పంపిణీ చేస్తున్న ఏఆర్వోలు దశరథ్ సింగ్ రాథోడ్, నయీముద్దీన్

జూబ్లీహిల్స్, ఏప్రిల్ 26: పటిష్టమైన ప్రజాస్వామ్యం కోసం ప్రతిఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని జూబ్లీహిల్స్ అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్, సికింద్రాబాద్ ఆర్డీఓ దశరథ్‌సింగ్ రాథోడ్ పేర్కొన్నారు. శుక్రవారం జూబ్లీహిల్స్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఓటరు స్లిప్ పంపిణీని ఖైరతాబాద్ తహసీల్దార్, ఏఆర్వో నయీముద్దీన్‌తో కలిసి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ.. 18 ఏండ్లు నిండిన యువత విధిగా ఓటింగ్‌లో పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా యూసుఫ్‌గూడ పోలీస్ బెటాలియన్‌లో ఓటర్లకు ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎన్నికల అధికారులు, సిబ్బంది

రాజీవ్‌నగర్‌లో ఓటర్లకు స్లిప్‌లు పంపిణీ చేస్తున్న డీసీ

పాల్గొన్నారు.

ఓటర్ స్లిప్‌లు పంపిణీ...

ఎర్రగడ్డ: రాజీవ్‌నగర్‌కాలనీ మహాలక్ష్మి ఎన్‌క్లేవ్‌లో ఓటరు స్లిప్‌ల పంపిణీని ఏఆర్వో, డిప్యూటీ కమిషనర్ సేవా ఇస్లావత్ ప్రారంభించారు. ఇంటింటికీ ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్‌లు, ఓటర్ గైడ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు వినయ్‌సాగర్, రాజీవ్‌నగర్ సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షుడు కృష్ణశర్మ, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, బీఎల్వోలు వీరగిరి, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

తైక్వాండోలో రాణిస్తున్న హర్షితకు అభినందనలు

హర్షితను అభినందించిన మాజీ ఎమ్మెల్యే పి.విష్ణువర్ధన్‌రెడ్డి

వెంగళరావునగర్, ఏప్రిల్ 26: తైక్వాండోలో రాణిస్తున్న బిట్ల హర్షిత యువతులకు స్ఫూర్తిదాయకమని జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే పి.విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జవహర్‌నగర్‌కు చెందిన హర్షితను ఆయన అభినందించారు. హర్షిత ఒక్క నిమిషంలో 154 స్పాట్ కిక్స్ కొట్టి హై రేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో చోటు దక్కించుకుంది. హర్షిత అబ్బురపరిచే ప్రతిభ కనబర్చడం సంతోషదాయకమని విష్ణు పేర్కొన్నారు. కార్యక్రమంలో కోచ్ బిట్ల సుశీల్‌కుమార్ పాల్గొన్నారు.

ఓటర్లలో చైతన్యం కల్పించాలి

జూబ్లీహిల్స్, ఏప్రిల్ 26: ఓటర్లలో చైతన్యం కల్పిస్తూ వంద శాతం ఓటింగ్ నమోదు చేసేందుకు కృషి చేయాలని జూబ్లీహిల్స్ నోడల్ ఆఫీసర్, 19వ సర్కిల్ యూసీడీ డీపీఓ వెంకటకిషన్‌రావు పేర్కొన్నారు. జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు శుక్రవారం యూసుఫ్‌గూడ సర్కిల్ బోరబండ సైట్-3లో స్వీప్ అవగాహన చేపట్టారు. ఎస్‌హెచ్‌జీ గ్రూపు సభ్యులు, మహిళలతో బూత్ లెవల్ అవేర్‌నెస్ క్యాంప్, 'ఐ ఓట్ ఫర్ షూర్' ర్యాలీ నిర్వహించారు. కమ్యునిటీ ఆర్గనైజర్లు ప్రశాంత్, వెంకటయ్య, శ్రీనివాసరావు, ఆర్పీలు, సిబ్బంది పాల్గొన్నారు.

'ఐ ఓట్ ఫర్ షూర్' ర్యాలీలో పాల్గొన్న వెంకటకిషన్‌రావు, మహిళలు

బీజేపీకి బుద్ధి చెప్పే సమయం వచ్చింది



ఉడ్డెంగడ్డ చౌరస్తాలో మేడే గోడపత్రికను ఆవిష్కరిస్తున్న ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి జైపాల్‌రెడ్డి, నాయకులు, కార్మికులు

మైలార్‌దేవ్‌పల్లి, ఏప్రిల్ 26: కార్మిక హక్కులను కాపాడాలంటే పెట్టుబడుదారుల పాలనను అంతం చేద్దాం, బీజేపీని ఓడిద్దాం అని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. రాజేంద్రనగర్ మండల ఏఐటీయూసీ ఉపాధ్యక్షుడు ఎ.రాజు అధ్యక్ష తన మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ ఉడ్డెంగడ్డలో 138వ మేడే గోడపత్రికను విడుదల చేశారు. అనంతరం జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. బీజేపీని ఓడించి దేశాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని అన్నారు. 29 కార్మిక చట్టాల పునరుద్ధరణకు పోరాడాలని పిలుపునిచ్చారు. దేశంలో మోడీ వచ్చిన తర్వాత కార్మికవర్గంపై, రైతులపై దాడి చేయడం మొదలైందని విమర్శించారు. పోరాడి సాధించుకున్న 44 రకాల చట్టాలను పెట్టుబడిదారులకు రెడ్‌కార్పెట్ వేస్తూ నాలుగు కోడ్‌లుగా చేసి తీవ్రమైన అన్యాయం చేశారని మండిపడ్డారు. సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని గతంలో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినా, అమలు చేయలేదన్నారు. మోదీ పాలనలో ఉద్యోగ భద్రత, ఈఎస్ఐ, పీఎఫ్, బోనస్ ఇతర అన్ని హక్కులను కోల్పోవాల్సి వస్తుందన్నారు. రైతులు, కర్షకులు, కార్మికులు పేదలు లోక్‌సభ ఎన్నికల్లో ఓటు ద్వారా మోదీకి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల సహాయ కార్యదర్శి వై.సాయిలు, శ్రీను, నరసింహులు, ఆశోక్, మురళి, శంకరమ్మ, శ్యామలమ్మ, అండాలు, పోచమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆస్తిపన్ను చెల్లించి రాయితీ పొందాలి

కమిషనర్ ప్రదీప్‌కుమార్

మణికొండ, ఏప్రిల్ 26: ఆస్తి పన్ను ఎప్పటికప్పుడు సక్రమంగా చెల్లించుకోవాలని మణికొండ మున్సిపాలిటీ కమిషనర్ ప్రదీప్‌కుమార్ ప్రజలను కోరారు. 2024-25 సంవత్సరానికి గాను ప్రాపర్టీ ట్యాక్స్‌పై ఐదు శాతం రిబేట్ ద్వారా స్వీకరిస్తున్నామని తెలిపారు. ఈనెల 30వరకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు. ఆస్తిపన్ను చెల్లించాలనుకునే వారు మణికొండ మున్సిపల్ కార్యాలయంలోని కౌంటర్‌లో లేదా ఆన్‌లైన్‌లో కూడా చెల్లించే అవకాశం కల్పిస్తున్నట్లు వెల్లడించారు.

29 నుంచి వేసవి శిక్షణ శిబిరం

హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న శ్రీవాణి

హిమాయత్‌నగర్, ఏప్రిల్ 26: పిల్లల్లో నైతిక విలువలను పెంపొందించాలనే ఉద్దేశంతో దూలపల్లిలోని డీఆర్ఎన్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఈనెల 29 నుంచి మే 11వ తేదీ వరకు వేసవి శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు కూకట్‌పల్లి ఇస్కాన్ సంస్థ ప్రతినిధులు శ్రీవాణి, రోమా, విజయలక్ష్మి తెలిపారు. శుక్రవారం హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ భగవద్గీత, రామాయణం, మహాభారతం, మెడిటేషన్ అంశాలపై శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. 6 ఏండ్ల నుంచి 18 ఏండ్ల లోపు వారు శిక్షణలో పాల్గొన్నాలని సూచించారు.

2 కిలోల గంజాయి స్వాధీనం

వెంగళరావునగర్, ఏప్రిల్ 26: గంజాయి విక్రయిస్తున్న ఓ వ్యక్తిని నార్కోటిక్ పోలీసులు చేశారు. ఏపీలోని భీమవరం పట్టణానికి చెందిన సత్యసాయి(27) మధురానగర్‌లో గది అద్దెకు తీసుకొని ఉంటున్నాడు. ఇన్‌స్పెక్టర్ మధుసూదన్‌రెడ్డి వివరాల ప్రకారం.. ఇతనికి భద్రాద్రి కొత్తగూడెంకు చెందిన వినోద్ డిగ్రీలో క్లాస్‌మెట్. సత్యసాయి కొత్తగూడెంకు చెందిన స్నేహితుడి వద్ద గంజాయిని నగరానికి తెప్పించి విక్రయిస్తున్నాడు. సమాచారం అందుకున్న నార్కోటిక్ పోలీసులు మధురానగర్ పోలీసులతో కలిసి గంజాయి అమ్ముతున్న సత్యసాయిని అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి 2 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

గోల్నాక: గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన అంబర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. శుక్రవారం మధ్యాహ్నం పటేల్‌నగర్ విక్టోరియా హోటల్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం పడిఉందన్న సమాచారంతో అక్కడికి వెళ్లి పరిశీలించగా మృతుడు (70) ఏండ్ల వయస్సు ఉంటుందని తెలిపారు. మృతుడి ఒంటిపై వైట్ షర్ట్, బ్లాక్ పైంట్, చేతికి వాచ్ ఉందన్నారు. మృతి డి సంబంధీకులు అంబర్‌పేట పోలీసులను సంప్రదించాలని కోరారు.

మేధావులు క్రియాశీల పాత్ర పోషించాలి

మాజీ మంత్రి జానారెడ్డి

కార్యక్రమంలో మాట్లాడుతున్న జానారెడ్డి

బంజారాహిల్స్, ఏప్రిల్ 26: రాబోయే లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో మేధావులు మౌనం వీడి లౌకిక, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం క్రియాశీలక పాత్ర పోషించాలని మాజీ హోం మంత్రి కుందూరు జానారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన నివాసంలో ఉమ్మడి రాష్ట్ర మాజీ ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు, రిటైర్డ్ ఇంజినీర్ ఇన్ చీఫ్ (పంచాయతీరాజ్) ఎంఏ కరీం, సీనియర్ జర్నలిస్టు కోటగిరి దైవాధీనంతో పాటు పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యావంతులు, న్యాయవాదులు, పాత్రికేయులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జానారెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల నేపథ్యంలో కొన్ని మతతత్వ శక్తులు ప్రజలను తప్పుదోవపట్టించే అవకాశం ఉందని అన్నారు. అలాంటి వాటిని ఎదుర్కొనేందుకు మేధావులు తమ వంతు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో వై.కృష్ణారెడ్డి, ఎంఏ ఖుర్షిద్, జి.ముకుందరెడ్డి, వై.హేమాలత, బైరు సైదులుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విహారయాత్ర వెళ్లొచ్చే సరికి సొత్తు మాయం

ఖైరతాబాద్, ఏప్రిల్ 26: విహారయాత్రకు వెళ్లొచ్చే సరికి ఓ ఇంట్లో సొత్తు మాయమైంది. ఖైరతాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. తుమ్మలబస్తీలో ఉండే శివకుమార్ ఈనెల 17న కుటుంబంతో కలిసి యాత్రకు వెళ్లాడు. వారం తర్వాత తిరిగొచ్చే సరికి ఇంటి తాళం మార్చి ఉంది. తాళాలు తీసే వ్యక్తితో తెరిపించి లోనికి వెళ్లి చూడగా, రూ.10వేల నగదు, వెండి పట్టీలు, వస్తువులు, వంటపాత్రలు, కుట్టు మిషన్ చోరీకి గురయ్యాయి. తమ సమీప బంధువు ఉండే అపార్ట్‌మెంట్‌లో వాచ్‌మెన్‌గా పనిచేసే రఫీక్ (29) గతంలో వీరి ఇంట్లో పనిచేశాడు. అయితే చిన్ని చిన్న చోరీలు చేసేవాడు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా, రఫీక్‌ను అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించారు. ఈ నెల 21న చోరీకి పాల్పడినట్లు విచారణలో తేలినట్లు పోలీసులు తెలిపారు.

50 శాతం రిజర్వేషన్‌తో మేనిఫెస్టో ప్రకటించాలి

హిమాయత్‌నగర్, ఏప్రిల్ 26: అన్ని రాజకీయ పార్టీలు ప్రకటించే మేనిఫెస్టోలో చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ల అంశాన్ని చేర్చాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు టి.వెంకట్రాములు డిమాండ్ చేశారు. శుక్రవారం హిమాయత్‌నగర్‌లోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశంలోని బహుజనులు 77 ఏండ్లుగా అణచివేతకు గురవుతున్నారని అన్నారు. అన్ని రంగాల్లో వెనుకబాటుతనమేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలు మరింత చైతన్యవంతులై హక్కుల సాధన కోసం పోరాటాలు చేయాలని పిలుపు నిచ్చారు.

కారు ఢీకొట్టడంతో ట్రాఫిక్ ఏఎస్ఐకి గాయాలు

బంజారాహిల్స్, ఏప్రిల్ 26: ట్రాఫిక్ విధుల్లో ఉన్న ఏఎస్ఐని ఢీకొట్టిన కారు డ్రైవర్‌పై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బంజారాహిల్స్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్ఐగా పనిచేస్తున్న ఎండీ ఉస్మానల్ ఖాన్ (56) విధి నిర్వహణలో భాగంగా గురువారం మధ్యాహ్నం 11.45గంటలకు సాగర్ సొసైటీ చౌరస్తాలో ఉన్నాడు. మహేంద్ర ఎక్స్‌యూవీ 100 కారు(టీఎస్09 ఎఫ్‌వీ 8723) ఏఎస్ఐని ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన ఆయనను స్టార్ ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. బాధితుడి ఫిర్యాదుతో కారు డ్రైవర్‌పై బంజారాహిల్స్ పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

డబ్బు చెల్లించడంలో మోసం.. వ్యక్తి అరెస్టు

వెంగళరావునగర్, ఏప్రిల్ 26: నగల దుకాణంలో ఆభరణాలు కొనుగోలు పోన్ పే చేసినట్లు నటించి షాపు నుంచి జారుకున్న ఓ వ్యక్తిని ఎస్ఆర్‌నగర్ పోలీసులు అరెస్టు చేశారు. ఎస్సై శ్రావణ్ వివరాల ప్రకారం.. బీకేగూడ బాలయ్యనగర్‌లోని రామ్‌దేవ్ నగల దుకాణంలో శ్రవణ్‌కుమార్(28) అనే వ్యక్తి రూ.44 వేలు విలువ చేసే 5.040 గ్రాముల చెవి రింగులను కొనుగోలు చేశాడు. యజమాని లేకపోవడంతో సేల్స్‌మన్ లక్ష్మణ్‌సింగ్ వద్ద చెవి రింగులు కొనుగోలు చేశాడు. డబ్బు యజమానికి పోన్‌పే పంపినట్లు సేల్స్‌మన్‌కు చూపి వెళ్లిపోయాడు. డబ్బు రాకపోవడంతో సేల్స్‌మన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ విషయమై మూసాపేటలోని తమ మరో బ్రాంచి నగల దుకాణం సిబ్బందికి చెప్పారు. శుక్రవారం మూసాపేటలోని దుకాణానికి నిందితుడు వెళ్లడంతో అక్కడి సిబ్బంది గుర్తించి పట్టుకొన్నారు. నిందితుడిని ఎస్ఆర్‌నగర్ పోలీసులకు అప్పగించారు.

హ్యాక్ చేసి నకిలీ ధ్రువపత్రాలు సృష్టించి

వెంగళరావునగర్, ఏప్రిల్ 26: దవాఖానలో కంప్యూటర్లను హ్యాక్ చేసి నకిలీ అనుభవ ధ్రువపత్రాలను తయారు చేసిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. ఎస్ఆర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో